బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరం




PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

ఆధునీకరించిన కల్లూరు ఏసీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 132 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 09 మే 2026


## కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా

# మారుస్తాం...

● దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి ● 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన ● మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం ● కొండంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపనలు





**కొడంగల్,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని మిగతా2లో...

## బెంగాల్ రాజకీయాల్లో

# బిజెపి శకం

● రాష్ట్ర సిఎంగా సువేందు అధికారి
● శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
● అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
● నేడు సిఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
● ప్రధాని మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు



**కోల్‌కతా,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, మిగతా2లో...




## తమిళనాడు ఉత్కంఠకు తెర

- నేడు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతుల లేఖలతో గవర్నర్‌తో మరోమారు భేటీ
- ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌కు గవర్నర్ అనుమతి
- 11 గంటలకు నెహ్రూ స్టేడియంలో ప్రమాణ కార్యక్రమం
- కాంగ్రెస్, లెఫ్ట్ తదితర పార్టీల మద్దతు లేఖలు సమర్పణ
- టివికె కూటమి బలం 120కి చేరిక..మద్దతుపై అనేక మెలికలు

## సోనార్ బంగ్లా కోసం కృషి

- మహనీయుల కలలు సాకారం చేస్తాం
- దశాబ్దాలుగా భయం గుప్పిట్లో బెంగాల్
- గో అక్రమ రవాణాకు కళ్లెం వేస్తాం
- చొరబాటు దారులను పూర్తిగా తరిమికొడతాం
- సరిహద్దుల్లో గట్టి నిఘా పెట్టి దేశాన్ని రక్షస్తాం
- కక్షసాధింపు రాజకీయాలకు బిజెపి దూరం
- బిజెపి లెజిస్లేచర్ పార్టీ భేటీలో అమిత్ షా స్పష్టీకరణ




## కృష్ణానగర్ వరదకు పరిష్కారం చూపుతాం

ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలసి పర్యటన

ముంపు ప్రాంతాలను గుర్తించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజధానిలో వర్షాకాలం వచ్చిందంటే రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అసలే ట్రాఫిక్, ఉప్పొంగే డ్రైనేజీలు.. తెరుచుకుని ఉండే మ్యాన్ హోల్స్ మిగతా2లో...

## తెలంగాణకు కేంద్ర సహకారంపై చర్చకు సిద్ధం

● కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు విమర్శలు మానితే మంచిది
● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి







## కొడంగల్‌పైనే కాదు.. రాష్ట్రంపై శ్రద్ధ పెట్టాలి

- బిఆర్ఎస్ ప్రాజెక్టులతో డబ్బులు వృధా చేసింది
- ఎక్కడా కాల్వలు నిర్మించి నీళ్లు పారించలేదు
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

## రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన

# శాంతిభద్రతలు



- నరగంలో వరుస హత్యలు ఆందోళనకరం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, మిగతా2లో...

## మూసీ ప్రక్షాళన సామాజిక బాధ్యత

● మూసీతో నగరరూపు రేఖలు మారుతాయి ● స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడుతుంది ● అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నాం ● ప్రజల్లో ఉన్న అనుమానాలు నివృత్తి చేయండి ● జనంలో విశ్వసనీయత కల్పించేలా కార్యాచరణ ● ఉన్న నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ ● కేబినెట్ సబ్‌కమిటీ భేటీలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక లక్ష్యంతో చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు కేవలం ఒక నది ప్రక్షాళన మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత అని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి అంటే మనుషులను దూరం చేయడం కాదు, వారిని భాగస్వాములను చేయడమేనని చాటి చెబుతూ అధికారులకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల్లో ఉన్న ప్రతి అనుమానాన్ని నివృత్తి చేసి, వారిలో పూర్తిస్థాయి విశ్వసనీయత కల్పించేలా అధికారుల కార్యాచరణ ఉండాలని సబ్ కమిటీ ఆదేశించింది. ప్రజల ప్రయోజనాలను మిగతా2లో...

## ప్రధాని పర్యటన తరవాత రాజకీయ మార్పులు

- బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు



**హైదరాబాద్,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు తెలిపారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్ని దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను శుక్రవారం రామచందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రెండు రోజులపాటు మిగతా2లో...




## సచివాలయంపై డ్రోన్ కలకలం

సోషల్ మీడియా ప్రచారంపై సర్కార్ సీరియస్

**అమరావతి,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజధాని అమరావతిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కలెక్టర్ల సదస్సు జరుగుతున్న సమయంలో.. సచివాలయంపై డ్రోన్ కలకలం అంటూ కొందరు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం మిగతా2లో...

# మూసీ ప్రక్షాళన సామాజిక బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని కమిటీ నొక్కి చెప్పింది. ప్రజల ఆస్తులకు, నివాసాలకు కనీస నష్టం కూడా కలగకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచిస్తోంది. ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా ఇప్పటికే ఉన్న నిర్మాణాల పై అతి తక్కువ ప్రభావం పడేలా అలైన్ మెంట్‌ను మార్చుకోవాలని కమిటీ సూచించింది. అత్యంత జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించింది. మూసీ పునరుజ్జీవనం ద్వారా నగరం రూపురేఖలు మారడమే కాకుండా, పరివాహక ప్రాంత ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడుతాయని, ప్రజల భాగస్వామ్యంతోనే ఈ అద్భుత ప్రాజెక్టు సాకారం అవుతుందని, 'అభివృద్ధి - ప్రజా హితం' రెండూ సమాంతరంగా సాగాలని కేబినెట్ సబ్ కమిటి అధికారులకు దిశ నిర్దేశర చేసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన మూసీ పునర్జీవం ప్రాజెక్టు క్యాబినెట్ సబ్ కమిటి సమావేశం శుక్రవారం ప్రజాభవన్ లో జరిగింది. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి డిప్యూటి సీఎం ఉన్నత స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పురోగతి, నిధుల సమీకరణ, నిర్మాణ పనులకు సంబంధించిన క్యాలెండర్ పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈస్ట్-టు-వెస్ట్ కారిడార్ లో భాగంగా నార్సింగి -గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణం చేయనున్నామని, ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణపై డిపిఆర్ తయారీ దశలో ఉందని పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. మీర్ ఆలం ట్యాంకు పురోగతి పనులను వివరించారు. గాంధి సరోవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కావాల్సిన భూమిని రక్షణ శాఖ నుంచి బదలాయింపు చేసుకునే అంశంపై చర్చించారు. పర్యావరణానికి సంబంధించిన అన్ని అనుమతులను తీసుకొని ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అధికారులను అదేశించారు, మూసి ప్రాజెక్టు పునర్జీవనం వల్ల కలిగే ఉపయోగాల గురించి నగరంలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. బస్టాండ్లు, మెయిన్ రోడ్లు హోర్డింగ్స్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు.

# కృష్ణానగర్ వరదకు పరిష్కారం చూపుతాం

(మొదటి పేజీ తరువాయి)

వెరసి వాహనదారులకు నరకప్రాయంగా ఉంటుంది. ఇక కృష్ణానగర్ నగర్ గురించి ఎంత చెప్పినా తక్కువే... చిన్నపాటి వర్షానికే రోడ్ల మీద డ్రైనేజీ ఉప్పొంగి ప్రవహిస్తూ వరదను తలపిస్తుంటుంది. ఈ క్రమంలో కృష్ణానగర్ వరద సమస్యపై హైడ్రా ఫోకస్ పెట్టింది. కృష్ణానగర్ వరద సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. కృష్ణానగర్‌లో కాలువల్లో పూడిక తీత పనులు ముమ్మరం చేసింది హైడ్రా. స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో కలిసి పనులను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల వరద కాలువను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అధికారులు. నాలాల్లో డీసిల్టింగ్ పనుల్లో జీహెచ్ఎంసీతో కలిసి హైడ్రా భాగస్వామ్యం వహిస్తోంది. ఎగువ ప్రాంతాలైన జూబ్లీహిల్స్, వెంకటగిరి నుంచి వచ్చే మట్టి కారణంగా సమస్య తీవ్రత పెరుగుతోందని అంటున్నారు అధికారులు. వరద నీరు సాఫీగా వెళ్లేందుకు కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు చర్యలు చేపట్టామని అన్నారు. కృష్ణానగర్ వరద ముప్పుకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రత్యామ్నాయ వరద కాలువ నిర్మాణంపై ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారని..8 నుంచి 9 అడుగుల లోతున్న కాలువల్లో 6 నుంచి 7 అడుగుల మేర పూడిక పేరుకుపోయిందని తెలిపారు అధికారులు. అవసరమైతే స్లాబులు తొలగించి పూర్తి స్థాయిలో పూడిక తొలగిస్తామని స్పష్టం చేశారు కమిషనర్ రంగనాథ్. నాలాపై నిర్మించిన ఒకటి రెండు ఇళ్లను గుర్తించామని... తప్పనిసరి పరిస్థితి వస్తేనే తొలగింపు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇళ్ల ఖాళీ చేయించటానికి ముందు నోటీసులు, తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు కమిషనర్ రంగనాథ్.

# బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

(మొదటి పేజీ తరువాయి)

పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006-09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయి (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపుర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు. తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్‌లో సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్-2 ఈయనేనని అంతా అనుకున్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగిన సువేందు.. మమతను ఓడించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో భవానీపుర్‌లో మమతను మరోసారి ఓడించి, ఇప్పుడు ఏకంగా బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు.

# తమిళనాడు ఉత్కంఠకు తెర

**చెన్నై,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):**తమిళనాట ఉత్కంఠకు తెరపడింది. టివికె అధినేత విజయ్ నేడు సిఎంగా ప్రమాణం చేయబోతున్నారు. వివిధ పార్టీల మద్దతు లేఖలు గవర్నర్‌కు సమర్పించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. తమిళనాడులో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన విజయ్ సారథ్యంలోని టీవీకే తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌ను విజయ్ రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయంత్రం కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖను ఆయనకు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించారు. మరోవైపు కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. శనివారం ఉదయం 11 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. మే 4న అసెంబ్లీ ఫలితాలు వెలువడిన అనంతరం గవర్నర్‌ను విజయ్ కలవడం ఇది మూడోసారి. విజయ్ రెండు చోట్ల గెలవడంతో టీవీకేకు 107 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉంది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరమైంది. ఐదుగురు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ టీవీకేకు మద్దతు ఇవ్వడంతో ఆ బలం 112కు చేరింది. ఈ క్రమంలో ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ, సీపీఎం సైతం బేషరతుగా టీవీకేకు మద్దతివ్వాలని నిర్ణయం తీసుకున్నాయి. దీంతో మెజారిటీ అవసరమైన 118 మంది సభ్యుల బలం టీవీకే సంపాదించగలిగింది. దీనికితోడు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్న ఐయూఎంఎల్ కూడా టీవీకేకు మద్దతు ప్రకటించింది. దీంతో టీవీకేకు మద్దతిస్తున్న ఎమ్మెల్యేల బలం 120కి చేరుకుంది. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం కొలువుదీరడానికి అడుగులు పడుతున్నా.. మిత్రపక్షాల షరతులు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. అటు కాంగ్రెస్, ఇటు వామపక్షాలు వీసీకే తమ మద్దతుకు సంబంధించి కీలక ప్రకటనలు చేశాయి. విజయ్ ప్రభుత్వంలో భాగస్వామ్యంపై వామపక్షాలు తమ వైఖరిని స్పష్టం చేశాయి. టీవీకే ప్రభుత్వానికి తాము కేవలం బయటి నుంచే మద్దతు ఇస్తామని.. కేబినెట్‌లో చేరే ఉద్దేశం లేదని లెఫ్ట్ పార్టీలు ప్రకటించాయి. ప్రస్తుత రాజకీయ అనిశ్చితిని తొలగించి, ఒక సెక్యులర్ ప్రభుత్వం ఏర్పాటు కావాలన్న ఉద్దేశంతోనే విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఇక, టీవీకేకు ముందుగానే మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. విజయ్‌కు ఒక కీలకమైన షరతు విధించింది. భవిష్యత్తులో టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ మతతత్వ పార్టీలతో చేతులు కలపకూడదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ షరతుకు లోబడి ఉంటేనే.. తమ 5 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని హైకమాండ్ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత కీలకమైన 2 స్థానాలు కలిగిన విదుతలై చిరుతైగల్ కట్చి అధినేత తోల్ తిరుమావళవన్ తనదైన వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. వచ్చే ఉపఎన్నికల్లో తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాన్ని తమకు కేటాయించాలని ఆయన షరతు పెట్టారు. తిరుమావళవన్ స్వయంగా తిరుచ్చి ఈస్ట్ నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ స్థానం ఇస్తేనే టీవీకేకు మద్దతుపై తుది సంతకం చేసే అవకాశం ఉంది.వామపక్షాలు కేబినెట్‌లో చేరకపోవడం వల్ల విజయ్ తన సొంత పార్టీ ఎమ్మెల్యేలకే ఎక్కువ మంత్రి పదవులు ఇచ్చుకునే అవకాశం ఉంటుంది. కానీ, తిరుమావళవన్ కోరుతున్న 'తిరుచ్చి ఈస్ట్' స్థానం విషయంలో విజయ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సోనార్ బంగ్లా కోసం కృషి

**కోల్‌కతా,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** సోనార్ బంగ్లా కలల సాకారానికి కొత్త ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలను ఓడిస్తూ తీర్పునిచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్ ఎన్నికల్లో పలు బెదిరింపుల, హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని, తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే చొరబాటుదారులు, గోవుల అక్రమరవాణాకు పూర్తిగా క్లళెం వేస్తామని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ బీజేపీ శానససభాపక్ష నేతగా సువేందు అధికారిని కేంద్రం హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు ప్రకటించారు. 'కాబోయే సీఎం'గా సువేందును అభివర్ణించారు. 'సోనార్ బంగ్లా లక్ష్య సాధన దిశగా పనిచేయడం, బెంగాల్ ప్రజల అంచనాలను నిలబెట్టడం మన బీజేపీ కార్యకర్తలందరి బాధ్యత అన్నారు. కవిగురు రవీంద్రనాథ్ ఠాగూర్ కలలు గన్న భయంలేని, ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించే బెంగాల్ వైపు నేడు మన ప్రయాణం సాగుతోంది' అని అమిత్‌షా అన్నారు. బెంగాల్ లెజిస్లేటివ్ పార్టీ నేత ఎన్నిక ప్రక్రియను పర్యవేక్షించేందుకు కేంద్ర పరిశీలకుడిగా అమిత్‌షా శుక్రవారంనాడు హాజరయ్యారు. ఈ సమావేశంలో సువేందు పేరు ప్రతిపాదనకు రాగా, కొత్తగా ఎంపికైన ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సువేందు అధికారిని బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ నేతగా అమిత్‌షా ప్రకటించారు. ఈనెల 9వ తేదీన కోల్‌కతాలోని బ్రిగేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమంలో బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయనుంది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... కమ్యూనిస్ట్ పాలన నుంచి బెంగాల్‌లో భయం, హింసాత్మక వాతావరణం ఉందని, ఇది ఆ తర్వాత తీవ్రంగా మారిందని అమిత్ షా ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో బెంగాల్ ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని అన్నారు. ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా 'సోనార్ బంగ్లా' లక్ష్యంతో ముందుకు సాగుతామని చెప్పారు.

బెంగాల్ భయం రహిత సమాజం దిశగా వెళ్తుందని అన్నారు. గత 5 దశాబ్దాలుగా బెంగాల్ శాంతిభద్రతలు, ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ పరంగా తీవ్రమైన ప్రతికూల రాజకీయాలను చూసిందని.. బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఇప్పుడు బీజేపీ బాధ్యత అని అన్నారు. బెంగాల్ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేస్తూ, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, శ్రీ అరబిందో, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి వారు కోరుకున్న బెంగాల్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తామని అన్నారు.

# తెలంగాణకు కేంద్ర సహకారంపై చర్చకు సిద్ధం

**హైదరాబాద్,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పన్నెండు ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అందించిన సహకారంపై తాము ఎప్పుడు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. హైదరాబాద్‌లో ప్రధాని మోదీ సభ తరువాత తెలంగాణలో మరింత బలోపేతం అవుతామని కేంద్ర మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమం కాదన్నారు. ఇది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. రూ. 9 వేల కోట్ల అభివృద్ధి పనులకు మోదీ నేరుగా తెలంగాణలో శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల కంటే ముందే ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు అయిందని చెప్పారు. తమిళనాడులో రాజ్యాంగ బద్ధంగా ఏ ప్రభుత్వం అయినా ఏర్పాటు చేయవచ్చునన్నారు. గవర్నర్ చర్యలను బిజెపికి అంటగట్టి విమర్శించడం మానుకోవాలన్నారు.

# కొడంగల్‌పైనే కాదు..రాష్ట్రంపై శ్రద్ధ పెట్టాలి

**హైదరాబాద్,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):**రిజర్వాయర్ల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా ఖర్చు చేసినా రైతులకు పూర్తిస్థాయిలో నీళ్లు ఇవ్వలేకపోయారని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. రిజర్వాయర్లు నిర్మించడం మాత్రమే సరిపోదని, నీళ్లు పొలాల వరకు చేరాలంటే కాలువలు కూడా నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రైతులకు ఆశించిన ప్రయోజనం కలగలేదని విమర్శించారు. టీఆర్ఎస్ నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆ ప్రాంతానికి తగిన న్యాయం జరగలేదని ఆరోపించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్‌కు 12 సీట్లు ఇచ్చినా అభివృద్ధి పనులు కనిపించలేదని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ప్రకటించాలని ప్రధాని మోదీని డిమాండ్ చేశారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకే తెలంగాణ రక్షణ సేన ఏర్పడిందని పేర్కొన్న కవిత.. త్వరలో మరో నీటి ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఆ ఉద్యమానికి లక్ష్మీదేవిపల్లి వేదిక కావడం గర్వంగా ఉందని చెప్పారు. ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ప్రధాని పర్యటన తరవాత రాజకీయ మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు అన్ని కేంద్ర బలగాల అధీనంలోకి వెళ్తాయని వెల్లడించారు. గ్రేటర్ ఎన్నికల ముందు మోదీ సభ జరగడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం చాలా ఉందని ఉద్ఘాటించారు. రెండు లక్షలకు పైగా మందితో ఈ సభ సక్సెస్ కాబోతుందని అన్నారు. బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా మోదీ సభ కోసం తరలి వస్తున్నారని తెలిపారు. ఈ సభ కోసం ప్రత్యేక రైళ్లు, బస్సులను ఏర్పాటు చేశామని రామచందర్‌రావు పేర్కొన్నారు.

# కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.కృష్ణ- వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మార్చుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతిభద్రతలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే, ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయిందని విమర్శించారు. శాంతిభద్రతల క్షీణతపై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. అంతేకాకుండా, నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతోందని స్పష్టం చేశారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ మీడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోందని ఆరోపించారు. 'పోలీస్ వ్యవస్థను రాజకీయ కక్షసాధింపు చర్యలకు వాడుకోవడం వల్లనే శాంతిభద్రతలు కుప్పకూలాయని' స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు తాజా ఎన్‌సీఆర్‌బీ నివేదికలు చెబుతున్నాయని, ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ గుర్తుచేశారు. హోం శాఖను కూడా తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి ప్రజల ఆస్తిపాస్తులను, ప్రాణాలను రక్షించడంలోనూ, శాంతిభద్రతలను కాపాడటంలోనూ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ వేధింపులు ఆపి, పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రజల్లో భరోసా కల్పించేలా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సచివాలయంపై డ్రోన్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత సీరియస్‌గా తీసుకుంది. శాంతిభద్రతల దృష్ట్యా కీలకమైన సమయంలో ఇలాంటి పుకార్లు పుట్టించడం వెనుక కుట్ర కోణం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. విజయవాడలోని సచివాలయంలో కలెక్టర్ల సదస్సు జరుగుతోంది. ఈ క్రమంలోనే ఆకాశంలో కనిపించిన ఓ విమానాన్ని.. డ్రోన్‌గా చిత్రీకరిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు కలకలం రేపాయి. కలెక్టర్ల సదస్సు జరుగుతున్న వేళ భద్రతా వైఫల్యం జరిగిందంటూ విమర్శలు చేసే ప్రయత్నం చేశారు. అయితే, పోలీసుల విచారణలో అసలు నిజం బయటపడింది. ఢిల్లీ నుంచి విజయవాడ వస్తున్న ౦ఎ2903 విమానాన్ని చూపించి.. అది డ్రోన్ అంటూ తప్పుడు ప్రచారం చేశారని పోలీసులు నిర్ధారించారు. సదరు విమానం నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే ల్యాండింగ్ కోసం ఆ మార్గంలో ప్రయాణించిందని అధికారులు స్పష్టం చేశారు.

# మే 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం

**ఈ నెల 11 నుంచి జిల్లాలో**
**హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభం**
**జనగణనపై అవగాహనకు వాక్ కార్యక్రమం**
**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**





**ములుగు జిల్లా ,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** జన గణనలో భాగంగా మొట్టమొదటి దశ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఈ నెల 11వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లాలో జరగనుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.జనగణన2027లో ప్రతి పౌరుడు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జనగణనపై శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయం వద్ద "జనగణన అవగాహన వాక్" ను చేపట్టారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరై, జనగణన అవగాహన వాక్ ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యాన్ని మే 10వ తేదీ వరకు తమ వ్యక్తిగత సెల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, పూర్తయిన తర్వాత ఒక యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపిస్తే సరిపోతుందని అన్నారు.ఈ గృహ గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు సుమారు 33 ప్రశ్నలు అడుగుతారని, ఇంట్లో మంచినీటి సౌకర్యం, కారు, టీవీ, సెల్ ఫోన్ వంటి పలు కనీస సౌకర్యాల గురించి సమాచారం నమోదు చేస్తారని తెలిపారు.ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను ఆర్టీఐ చట్టం కింద కూడా ఎవరికీ ఇచ్చే అవకాశం ఉండదని తెలిపారు.ఈ హౌస్ లిస్టింగ్ 2027 ఫిబ్రవరిలో జరిగే ప్రధాన జనాభా గణనకు మొదటి దశ అని, ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాధానాలు చెప్పి సహకరించాలని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్.జి,ఆర్డీఓ వెంకటేష్,వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు,తహసీల్దార్లు, ఎంపీడీవోలు,ఎంఈవోలు,సిబ్బంది,యువత, విద్యార్థులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కమర్షియల్ ఎల్ పీజీ సిలిండర్ ధరల భారీ పెరుగుదలపై ప్రధాని జోక్యం చేసుకోవాలి

**తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్**
**అధ్యక్షుడు ఎస్. వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్, మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలలో జరిగిన అపూర్వమైన పెరుగుదల కారణంగా వేలాది చిన్న ఆహార విక్రేతలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, హోటల్స్, బేకరీలు మరియు రోడ్డు పక్కన ఉన్న భోజన కేంద్రాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ విషయంపై ప్రధాని నరేంద్ర మోడీ తక్షణ జోక్యం చేసుకోవాలని తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎస్. వెంకట్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచంద్రరావు ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఇటీవల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు భారీగా పెరగడం వల్ల చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న ఆహార వ్యాపార నిర్వహకులు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడికి గురయ్యారు. ఈ సంస్థలు ప్రధానంగా మధ్యతరగతి కుటుంబాలు, విద్యార్థులు, హాస్టల్ నివాసితులు, కూలీలు, రోజువారీ వేతనదారులకు అందుబాటు ధరలో ఆహారం అందిస్తున్నాయి. మార్కెట్‌లో ధరల సున్నితత్వం కారణంగా ఇంధన వ్యయం పెరిగినా, ఆహార ధరలను అనుపాతంగా పెంచడం వీరికి సాధ్యపడటం లేదు. చాలా మంది వ్యాపారులు అధిక ధరలకు ఎల్పీజీ సిలిండర్లు కొనుగోలు చేస్తున్నారని సమాచారం. దీనివల్ల వారి వ్యాపార నిర్వహణ కష్టసాధ్యమవుతోంది. కొన్ని చిన్న సంస్థలు మూసివేయబడే పరిస్థితి ఏర్పడింది లేదా వంట కోసం కట్టెలు మరియు బొగ్గు వంటి పర్యావరణానికి హానికరమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగించే ప్రమాదం ఉంది.ఈ సమస్య కేవలం వాణిజ్య పరమైనది మాత్రమే కాదు, ఇది నేరుగా కింది అంశాలకు సంబంధించినది: 1. వేలాది చిన్న వ్యాపారుల జీవనోపాధి2. తక్కువ ఆదాయం గల ప్రజలకు అందుబాటు ధరలో ఆహారం అందుబాటులో ఉండటం3. చిన్న ఆహార సంస్థలకు సబ్సిడీ / మద్దతు వ్యవస్థల అవసరం4. బ్లాక్ మార్కెట్ దోపిడీ మరియు కృత్రిమ కొరత నివారణ5. సూక్ష్మ మరియు చిన్న ఆహార వ్యాపారాలను మూసివేత మరియు ఆర్థిక పతనం నుండి రక్షించడంఅదనంగా, కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్లపై ప్రస్తుతం 18% జీఎస్టీ విధించబడుతోంది. తరచుగా ధరలు పెరగడం మరియు అధిక జీఎస్టీ కారణంగా హోటల్ మరియు ఆతిథ్య రంగాలలో అవసరమైన సేవల ఖర్చు మరింత పెరిగింది. కనీసం 5% జీఎస్టీ రేటు ఐటీసీ సౌకర్యంతో అమలు చేయాలని మనవి. మీ సమయోచిత జోక్యం ఆహార, హాస్పిటాలిటీ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తుంది. ఈ విషయాన్ని సానుభూతితో మరియు అత్యవసరంగా పరిగణించబడుతుందని ఆశిస్తున్నామని వారు తెలిపారు.

# బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరం

**బాలల సంరక్షణ చట్టాలపై ప్రజలంతా**
**అవగాహన కలిగి ఉండాలి: మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా మే08(పిసిడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన వివిధ రకాల గోడ పత్రికలు, కరపత్రాలు సంబంధించిన ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారిణి జూ ప్రేమలత గారి అధ్యక్షతన జరుగగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి మంత్రి సీతక్క ఈ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమాజం సాంకేతికతతో ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇప్పటికీ సమాజంలో బాల్య వివాహాలు జరిపించే చర్యలు సామాజిక అభివృద్ధికి గొడ్డలి పెట్టు అని అన్నారు. వెనుకటి రోజుల్లో ఏ సౌకర్యాలు లేని రోజుల్లో ఎంతో మంది తల్లితండ్రులు తమ ఆడ పిల్లలను చదివించారని, కానీ ప్రస్తుతం ఆడపిల్లలు ఉన్నత చదువులు చదివి ఎంతో గొప్ప స్థాయికి ఎదిగేలా ప్రభుత్వాలు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ కొంతమంది తల్లితండ్రులు మాత్రం తమ పిల్లలకు చిన్న వయస్సులోనే పెళ్ళిళ్ళు జరిపించడం చాలా బాధాకరం అని అన్నారు.ముఖ్యంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సిబ్బంది బాల్య వివాహాలను ఆపుతున్న సందర్భంలో చాలా మంది మాకు చట్టం తెలియదు అని అంటున్నారని, కానీ చట్టం గురించి తెలుసుకొని, మనం చేసే ప్రతీ పనీ చట్టానికి లోబడే ఉండేలా జాగ్రత్త వహించాల్సిన బాధ్యత ఈ సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని అన్నారు తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతోనే ఏ కార్యక్రమం అయిన విజయవంత అవుతుందని, కావున అంతా కలిసి మన ములుగు జిల్లాను బాలలకు స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దుదామని మంత్రి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాలకార్మిక వ్యవస్థ నిషేధం, బాలల పై లైంగిక వేధింపుల నిరోధం, చట్ట బద్ధమైన దత్తత విధానాలు మరియు చిన్నారులకు ఆపదలో చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ కి కాల్ చేసి సమాచారం అందించాలని అలాగే వివిధ బాలల పరిరక్షణ అంశాలపై రూపొందించిన ఈ గోడ పత్రికలు, కరపత్రాలు మరియు బ్రోచర్లు అర్థ వంతంగా ప్రజలకు సులువుగా అర్థమయ్యేలాగా రూపొందించారని సిబ్బందిని అభినందించారు. ఈ ప్రచార సామాగ్రిని వినియోగించి ప్రజలకు బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై మరింత అవగాహన కలిగించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ వికాస్ మీనా ల, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జ.ం. మహేందర్ జీ, =ఐూ వెంకటేష్ , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జీ. ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునీకరించిన కల్లూరు ఏసీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**సత్తుపల్లి, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆధునీకరించిన కల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.శుక్రవారం సత్తుపల్లి కి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ముందుగా ఏసీపీ వసుంధర యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోగల సత్తుపల్లిలో ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో ఏసీపీ కార్యాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఏసీపీ కార్యాలయాల ఆధునీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, సైబర్ నేరాల కట్టడికి మరింత కృషి, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన చర్యలు చెప్పట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్ )రామానుజం, ఇన్స్పెక్టర్ శ్రీహరి, సిఐ ముత్తులింగం, కల్లూరు డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.



## ఆటో బోల్తా క్షతగాత్రులను పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి

- క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు
- వావిలాల గ్రామ పరిధిలో ఆటో బోల్తా..



**తొర్రూరు ప్రతినిధి, మే 8(పీసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నుండి పెద్దవంగరకు తన కార్యకలాపాలపై వాహనంలో వస్తున్న క్రమంలోపాలకుర్తి మండలం వావిలాల గ్రామ పరిధిలో ఆటో బోల్తా పడిన ఘటన చూసి వారిని ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి దుర్ఘటనలు అనేకం జరుగుతున్నాయని ఆటో డ్రైవర్లు కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని నెమ్మదిగా వెళ్లి ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆమె అన్నారు. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా, పాలకుర్తి నుండి తమ కార్యక్రమాల నిమిత్తం పెద్దవంగర వెళున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రమాద స్థలంలో ఆగి క్షతగాత్రులను పరామర్శించారు.గాయపడిన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని వారు తెలిపారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి.



**ములుగు జిల్లా ,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి. సంబధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ అంశాలపై జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు 13.05.2026 నుండి 21.05.2026, ప్రాక్టికల్ పరీక్షలు 22.05.2026 నుండి 25.05.2026 వరకు జరగనున్నాయని తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని, పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామని, పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, బందోబస్తు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, పోస్టల్ సేవలు తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ జనరల్ విభాగంలో 1050 మంది, వొకేషనల్ విభాగంలో 39 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 227 మంది, వొకేషనల్ విభాగంలో 19 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఐ.ఇ.ఓ నాయిని వీరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం ఐటీడీఏలో పాలకమండలి సమావేశాలపై నిర్లక్ష్యం?



**ఏటూరునాగారం,మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం ఐటీడీఏలో పాలకమండలి సమావేశాలు నిర్వహించకపోవడంపై గిరిజన సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 2019 తర్వాత ప్రతి నాలుగు నెలలకు ఒకసారి జరగాల్సిన పాలకమండలి సమావేశాలు ఇప్పటివరకు నిర్వహించకపోవడంతో గిరిజన సమస్యలు పేరుకుపోతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రత్యేకించి విద్యాశాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కాక గిరిజన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. మరోవైపు ఇంజినీరింగ్ విభాగాల్లో అధిక సంఖ్యలో ఖాళీలు ఉండటంతో అభివృద్ధి పనుల పర్యవేక్షణ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాల్సిన అవసరం ఉన్నప్పటికీ పాలకమండలి సమావేశాలు లేకపోవడం వల్ల నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని అంటున్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం ఇప్పటికీ కలగానే మారిందని అభిప్రాయపడుతున్నారు.

## ఉత్తమ జాతి వృషభాలను అందించనున్న రాజస్థాన్ ప్రభుత్వం

- తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్




**హైదరాబాద్, మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** గోవంశ సంరక్షణ, జాతి అభివృద్ధికి తెలంగాణ లోని గోశాలల కోసం ఉత్తమ జాతి వృషభాలను అందించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ తెలిపారు. శుక్రవారం నగరంలో జరిగిన 'గ్లోబల్ రాజస్థాన్ అగ్రిటెక్ మీట్' కార్యక్రమంలో గోశాల ఫెడరేషన్, 'లవ్ ఫర్ కౌ' సంస్థల ప్రతినిధి బృందం రాజస్థాన్ పశుసంవర్ధక, డెయిరీ, గోపాలన శాఖ మంత్రి జోరారామ్ కుమావత్ ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాచిగూడ ప్రాంతానికి చెందిన లవ్ ఫర్ కౌ ట్రస్టీ రితీష్ జాగీర్దార్, మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ పాలలో నాణ్యత పెంచడానికి, దేశీ ఆవుల జాతిని మెరుగుపరచడానికి రాజస్థాన్ శ్రేష్టమైన వృషభాలను ఉచితంగా అందించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ విషయంలో మంత్రి జోరారామ్ కుమావత్ సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. రాజస్థాన్ ప్రభుత్వ నిర్ణయం పట్ల తెలంగాణ లోని గోపాలకులు. గోశాలల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఇది గో సంరక్షణ దిశగా పడిన ఒక గొప్ప ముందడుగు అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖేష్ చౌహాన్, దిలీప్ పాలివాల్, జస్రాజ్ శ్రీశ్రీమాల్, తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి సత్యం నిర్లక్షంతోనే ధాన్యం రైతులకు తిప్పలు

**● బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**గంగాధర మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి మండలం ఆర్నకొండలో తూకం వేసి తయారుగా ఉన్న వేల బస్తాల ధాన్యం తరలించడం లేదని మండలంలోని ఆర్నకొండ లోరైతులు రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. చొప్పదండి మండలంలో అనేక ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గత వారం రోజులుగా తూకం వేసి బస్తాల్లో నింపిన ధాన్యం మిల్లర్లు దిగుమతి చేసుకోక రవాణా లారీలు లేక కొనుగోలు కేంద్రాలలోనే ఉండిపోయింది.నిన్న ఆకస్మాత్తుగా గాలి దుమారం తో పాటు వర్షం రావడంతో రైతులు పాలిథిన్ కవర్లు లేక నానా అగచాట్లు పడ్డారు. చొప్పదండి మండలం నుంచి సేకరించవలసిన దాన్యంలో ఇప్పటివరకు కేవలం 10 శాతం మాత్రమే ప్రభుత్వం సేకరించగలిగింది. మిగిలిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే బస్తాలలో నింపి గాని లేదా రైతు ధాన్యం రాశులుగా గాని అలాగే ఉంది. ఎండలు విపరీతంగా కాస్తుండడంతో ధాన్యం పూర్తిగా ఎండి తేమ శాతం 11% - 12% కు పడిపోయింది. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో తీవ్ర ఆగ్రహంగా ఉన్న రైతులు నిన్నటి గాలి దుమారంతో మరింత ఆందోళన చెంది బి ఆర్ ఎస్ మాజీ శాసన సభ్యులు సుంకే రవిశంకర్ మరియు బీజేపీ నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మొగిలి మహేష్ ల తో కలసినేడు ఉదయం కొనుగోలు సెంటర్ సమీపంలోనే ఉన్న ఆర్నకొండ డబల్ రోడ్డుపై బైఠాయించారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలపై స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం నిర్లక్ష్య వైఖరి వహిస్తూ ఉన్నారని కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఎక్కడిధక్కడే ఉన్నా యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఇప్పటికీ 90 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని తక్షణం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా ఖరీదు చేసి తరలించాలని చొప్పదండి మండలంలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో లక్షలాది బస్తాల ధాన్యం అలాగే ఉంటే మేడిపల్లి సత్యం ప్రతిపక్షాలను విమర్శించడం విడ్డూరం అన్నారు.ఆర్నకొండ సింగిల్ విండోలో 14000 బస్తాలు రాగంపేటలో 6000 బస్తాలు దేశాయిపేట లో 800 బస్తాలు చొప్పదండి సింగిల్ విండో పరిధిలో 80,000 బస్తాల ధాన్యం కల్లాలలోనే ఉండిపోతే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాత్రం ప్రతిపక్షాలను విమర్శిస్తూ పొద్దుపుచ్చుతున్నారని ఆరోపించారు. చొప్పదండి సి ఐ ప్రదీప్ కుమార్, రామడుగు ఏస్ ఐ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు కార్యక్రమంలో చొప్పదండి బిజెపి రూరల్ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్. దేశాయిపేట సర్పంచ్ గుంట రవి అర్నకొండ మాజీ ఎంపిటిసి గొల్ల సునంద -గట్టయ్య, బిజెపి ప్రధాన కార్యదర్శి కొమ్ము రమేష్, గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, రాపెల్లి శ్రీనివాస్,కాయిత సాయి, గుండె వెంకటేష్,, రైతులు మ్యాకల రాములు, దామెర మధుసూదన్ రెడ్డి. దయ్యాల శేఖర్, జక్కుల అంజయ్య,మొగిలి మహేష్, శంకర్,హేమారెడ్డి, మావురం మల్లికార్జున్ రెడ్డి, గంగారెడ్డి, రామచంద్ర రెడ్డి కదారి భూమయ్య,ఏముండ్ల భూమయ్య, విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపటి కరీంనగర్ బందుకు నగర ప్రజలు సహకరించాలి: ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ టౌన్ మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల మధ్యన వైరుధ్యం ఉండొచ్చు, భేదాభిప్రాయాలు ఉండొచ్చు.. కానీ కరీంనగర్ చరిత్రలో ప్రప్రథమంగా.. నా క్యాంపు కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని.. ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ప్రభుత్వ ఆస్తులను, ప్రజల ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. నిన్నటి రోజు గురువారం నా క్యాంపు కార్యాలయం పై దాడి ఘటనను నిరసిస్తూ.. శనివారం రోజున కరీంనగర్ నగర బంద్ కు పిలుపునిస్తున్నామని.. ఈ బందుకు కరీంనగర్ నగర అన్ని వర్గాల ప్రజలతో పాటు, వ్యాపార వాణిజ్య సంస్థలు, బందుకు శాంతియుతంగా మద్దతు ఇవ్వాలని, ఈ బందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులందరూ శాంతి యుతంగా బంధులో పాల్గొని సహకరించాలనీ కోరారు.

## గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ సుధాకర్ మృతికి సంతాపం

**● కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత ● ఎంపీడీవో డి చంద్రశేఖర్**



**కల్లూరు, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో వెంకటాపురం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్గా పనిచేస్తున్న ఎక్కిరాల సుధాకర్ శుక్రవారం ఉదయం మృతిచెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ కుటుంబానికి అండగా నిలుస్తూ గ్రామపంచాయతీ తరఫున ఎంపీడీవో చంద్రశేఖర్ గ్రామ సర్పంచ్ వడ్లమూడి బేబీ స్వరాజ్యలక్ష్మి చేతుల మీదుగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.సుధాకర్ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించిన తీరు చిరస్మరణీయమని పలువురు పేర్కొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పెళ్లిరోజు శుభాకాంక్షలు

**- సచివాలయంలో మంత్రిని కలిసిన 15వ వార్డు కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్**

**- పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**- హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి దంపతులకు అభినందనలు**



**కల్లూరు, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని హైదరాబాద్ సచివాలయంలో 15వ వార్డు కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు పుష్పగుచ్ఛం అందజేసి వారి జీవితం ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్కినేని ప్రసాద్, మండలి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మంత్రివర్యులు ప్రజాసేవలో నిరంతరం ముందుండి పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారు కొనియాడారు.అలాగే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మంత్రివర్యులకు మరొకసారి శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ కార్యాలయాల దారిలో బురద తిప్పలు.. పట్టించుకోని పంచాయతీ!

**● పశువైద్యశాల, గ్రంథాలయానికి వెళ్లాలంటే నరకయాతన**

**● ఒక్క చినుకు పడితే చాలు నిలుస్తున్న నీరు.. బురదమయంగా రహదారి**

**● గ్రామ పంచాయతీ ముందే ఉన్నా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు**



**ఏటూరునాగారం,మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోనే ఉన్న పశువైద్యశాల మరియు గ్రంథాలయానికి వెళ్లే రహదారి పరిస్థితి అధ్వాన్నంగా మారింది. నిత్యం రైతులు, విద్యార్థులు తిరిగే ఈ మార్గం కొద్దిపాటి వర్షానికే బురదమయంగా మారుతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. **బురదలో ప్రయాణం.. రైతులకు, విద్యార్థులకు కష్టాలు**మండల కేంద్రంలోని పశువైద్యశాలకు, గ్రంథాలయానికి వెళ్లడానికి ఒకటే మార్గం ఉండగా, ఆ రహదారి ప్రస్తుతం గుంతలమయంగా తయారైంది. చిన్నపాటి వర్షం కురిసినా నీరు నిలిచిపోయి బురద పేరుకుపోతోంది. పశువులకు వైద్యం చేయించుకోవడానికి వచ్చే రైతులు, పుస్తకాలు చదువుకోవడానికి వచ్చే విద్యార్థులు ఈ బురదలో నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు బురదలో కూరుకుపోతుండటంతో పాదచారులు సైతం నడవడానికి జంకుతున్నారు. **పంచాయతీ ముందే ఈ దుస్థితి!** విచిత్రమేమిటంటే, ఈ సమస్య గ్రామ పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఉన్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. స్థానిక అభివృద్ధిని పర్యవేక్షించాల్సిన పంచాయతీ అధికారులు తమ కార్యాలయం ముందే రోడ్డు ఇలా తయారైనా పట్టించుకోకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, తక్షణమే ఈ రహదారికి మరమ్మతులు చేపట్టి బురద తిప్పల నుండి విముక్తి కల్పించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బత్తులపల్లిలో ఉపాధి హామీ పనుల పరిశీలన

**● కూలీల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి ● కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ**

**● ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన: ఎంపీడీవో డి చంద్రశేఖర్**










**కల్లూరు, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలో బత్తులపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో డి చంద్రశేఖర్ శుక్రవారం పరిశీలించారు. పని ప్రదేశంలో కూలీలకు అందిస్తున్న సౌకర్యాలను సమీక్షిస్తూ తాగునీరు, నీడ కోసం ఏర్పాటు చేసిన టెంట్లు, మెడికల్ కిట్లను పరిశీలించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఎవరైనా నీరసానికి గురైనా లేదా వడదెబ్బకు లోనైనా వెంటనే చికిత్స అందేలా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని గ్రామ కార్యదర్శులకు ఆదేశించారు. అవసరమైన కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కువ సంఖ్యలో పనులకు హాజరై ఆదాయం పొందాలని సూచించారు. గ్రామ కార్యదర్శులు కూడా కూలీలకు అవగాహన కల్పించి అధిక సంఖ్యలో పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులను కలిసి ఈ నెలాఖరులోపు ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. అలాగే గ్రామ నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ, వాటి ఎదుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో హేమమాలిని, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు ఘన సన్మానం

**● విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** పదో తరగతిలో అద్భుత ప్రతిభ కనబరిచిన ములుగు జిల్లా విద్యార్థులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) కలెక్టరేట్‌లో ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది (2026) పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా 99.30% ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి సరికొత్త రికార్డు సృష్టించింది. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారికి అభినందనలు తెలిపారు.విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, చదువు ఒక్కటే శాశ్వత ఆస్తి అని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.రాష్ట్ర సగటు ఉత్తీర్ణత 95.15% ఉండగా, ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటుడి.ఎఫ్.ఓ వికాస్ మీనా అదనపు కలెక్టర్ (రెవెన్యూ): సి.హెచ్. మహేందర్ జిఆర్.డి.ఓ వెంకటేష్డి.ఈ.ఓ సిద్ధార్థ రెడ్డి మరియు ఇతర అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్..







**కరీంనగర్ టౌన్ మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగరంలోని కాపువాడలో ఉన్న కరీముల్లాహ్ షా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో పూల చాదర్ సమర్పించి దుఆ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రార్థనలు చేశారు. అనంతరం స్థానికులకు, భక్తులకు స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ, బీసీ సంక్షేమం మరియు రవాణా రంగ అభివృద్ధికి పొన్నం ప్రభాకర్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని, భవిష్యత్తులో రాష్ట్రానికి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డీసీసీ అధ్యక్షులు వి. అంజన్ కుమార్, కాంగ్రెస్ మైనారిటీ మరియు కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్, ఎండీ కలిమోద్దీన్, అబ్దుల్ రహేమాన్, లేయీక్ ఖాద్రీ, ఖాజా ఖాన్, ఆమెర్, ఎండీ సలీమొద్దీన్, షాహిద్, జమీలోద్దీన్, బషీర్, అబ్దుల్ బారి, అజీం, గణపతి రాజ్ కుమార్, సిరాజ్ భాయ్, అహ్మద్ భాయ్, అజ్మాత్, ఇమ్రాన్, సర్వర్ ఖాన్, ఆరిఫ్, ముజాహిద్, సలీమ్, మెరాజ్, ఇమ్రాన్ అలీ, ఫాహాద్, అక్బర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం: కరీంనగర్‌లో సేవా కార్యక్రమాలతో ఘనంగా వేడుకలు..













**కరీంనగర్ మే 8(పిసి డబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా సేవా కార్యక్రమాలు, సంబరాలు నిర్వహించారు, నగర వ్యాప్తంగా అన్నదానం, రక్తదానం, ఉచిత వైద్య శిబిరాలు, మజ్జిగ పంపిణీ, కేక్ కటింగ్‌లతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఇందిరా చౌక్ వద్ద జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ హాజరై పుట్టినరోజు కేకు కట్ చేయడంతో పాటు మజ్జిగ పంపిణీ చేసినారు, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. ఒక విద్యార్థి నాయకునిగా అనేక ఉద్యమాలు చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సహకారం చేయడంలో భాగంగా కీలక పాత్రను పోషించడంతో పాటు నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో కీలకమైన బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేస్తున్న పొన్నం ప్రభాకర్ పుట్టినరోజును రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు కార్యకర్తలు ఆనందంగా జరుపుకుంటున్నారు. భవిష్యత్తులో ప్రజా క్షేత్రంలో వారు ప్రజలకు సేవలు అందించాలని వారి సారధ్యంలో బీసీ బిల్లు ప్రవేశపెట్టడంతో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడానికి చేసిన సేవలు కృషి మరువలేనిదని, జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలూ పొన్నం ప్రభాకర్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకుంటూ పుట్టినరోజు వేడుకలు, సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, పేద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే ఆలోచన చేయడం, బీసీ బిల్లు అమలుకు నిరంతర కృషి చేయడం, వారి పనితనానికి నిదర్శనం, రానున్న రోజుల్లో వారు మరిన్ని గొప్ప పదవులు చేపట్టి కరీంనగర్ జిల్లాకు రాష్ట్రవ్యాప్త గుర్తింపు తీసుకురావాలని సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి విద్యార్థి నాయకులుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వారు మార్క్ ఫెడ్ చైర్మన్ గా పార్లమెంట్ సభ్యులుగా నేడు మంత్రిగా పనిచేస్తూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు వారు ఎంపీగా కరీంనగర్ లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నేడు ప్రజల ముందు సజీవ సాక్షాలుగా ఉన్నాయి, అటు కార్యకర్తలకు ఇటు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్ కి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం టీమ్ పొన్నం ఆధ్వర్యంలో రామ్‌నగర్ గ్రీన్‌హౌస్‌లో రక్తదానం, హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర ఆలయం వద్ద లయన్స్ క్లబ్ ఫుడ్ ట్రక్ ద్వారా అన్నదానం చేయడం జరిగింది,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి తదితరులు హాజరైనారు. భగత్ నగర్ హరిహర క్షేత్రం ఆలయ చైర్మన్ యాగండ్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయంలో పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు జరిపి, మజ్జిగ పంపిణీ చేశారు,నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్ఖానా గడ్డ వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణీ చేశారు,×టీఖజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశం ఆధ్వర్యంలో రేకుర్తి అంబేద్కర్ చౌరస్తా వద్ద మరియు బస్టాండ్ వన్ డిపో వద్ద కేక్ కటింగ్ చేసి ప్రయాణికులకు, ఆర్టీసీ కార్మికులకు మిఠాయిల పంపిణీ చేసినారు,జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ డిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్యాల సుజిత్ తదితరులు హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేశారు,కాంగ్రెస్ నేత రుద్రాక్ష కృష్ణ ఆధ్వర్యంలో గోదాంగడ్డ రఘుపతి రెడ్డి ఆసుపత్రి వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించగా స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో కరీముల్లా షా దర్గాలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిడిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తో పాటు పలువురు నేతలు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి పూలచాదర్ సమర్పించినారు.నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ ఆధ్వర్యంలో మదీనా కాంప్లెక్స్ లేబర్ అడ్డ వద్ద కేక్ కటింగ్ చేసి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసినారు. కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మార్కెట్ రోడ్ అమరవీరుల స్థూపం వద్ద మీల్స్ ఆన్ వీల్స్ వాహనంపై ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించినారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో సవరన్ స్ట్రీట్ నెహ్రూ విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి విశాల్ ఆధ్వర్యంలో భగత్ నగర్ అయ్యప్ప ఆలయంలో హనుమాన్ మాలదారుల కోసం అన్న దానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఎస్ఆర్ఆర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ చక్రధర్, ఐ. ఎన్ .టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశం ఆధ్వర్యంలో వాకర్సుతో కలిసి కేక్ కట్ చేసి, రాగి జావ పంపిణీ చేయడం జరిగింది. సీనియర్ కాంగ్రెస్ నేత బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు జరిపినారు. 6వ డివిజన్ కాంగ్రెస్ నేత మిడిదొడ్డి కపిల్ మాధవ్ ఆధ్వర్యంలో ఐకేపీ సెంటర్‌లో హమాలీలకు మజ్జిగ పంపిణీ చేసినారు. ఎన్ఎస్ యుఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డులోని వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది,కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య ఆధ్వర్యంలో కట్టరాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి, హనుమాన్ మాలదారులకు భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలలో నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థి నాయకుడిగా ఉద్యమాలు చేసి, తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన పొన్నం ప్రభాకర్ గారు నేడు మంత్రిగా బీసీ బిల్లు, మహిళలకు ఉచిత బస్సు వంటి కార్యక్రమాలతో ప్రజా సేవ చేస్తున్నారని కొనియాడారు. మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా, ఎంపీగా కరీంనగర్ అభివృద్ధికి కృషి చేశారని, ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్ కాంగ్రెస్ కార్యదర్శి సిరిపురం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో టవర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యులందరికీ కుమార్ గారితో పాటు పలువురు నాయకులు హాజరై కేక్ కట్ చేయడంతో పాటు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో నాయకులు మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, ఊట్కూరు నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ముత్యం శంకర్ గౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, పర్వత మల్లేశం, ఆకుల ఉదయ్, పొన్నం సత్యనారాయణ గౌడ్, కటకం వెంకటరమణ, మల్యాల సుజిత్ కుమార్, మడుపు మోహన్, మాచర్ల ప్రసాద్, అబ్దుల్ రెహమాన్, సిరాజు హుస్సేన్, హర్ష మల్లేశం, కామ్ రెడ్డి రామ్ రెడ్డి, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్ దాసారపు అనురాగ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, ఆనంద్, మెతుకు కాంతయ్య, కుంభాల రాజు కుమార్, పెంట శేఖర్, అహమ్మద్ అలీ, కూన దామోదర్, సదానంద చారి, సిరిపురం నాగ ప్రసాద్, హసీనా, కొట్టే ప్రభాకర్, కొలగాని అనిల్, ఆమేర్, స్వప్నశ్రీ,మమత, బందెల శ్రీనివాస్, మీసా రమాదేవి, ములుగు ప్రకాష్, బండి శరణ్య గౌడ్, సిరిపురం లావణ్య, సుంకర గణపతి, జ్యోతి రెడ్డి, చంద్రయ్య గౌడ్, నిహాల్, అజయ్ గౌడ్, ఊకంటి రవీందర్ రెడ్డి,తోట అంజయ్య, గడప శ్రీనివాస్ , రాచకొండ ప్రభాకర్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గడ్డం శ్రీరామ్, చిలుక హనుమంత రెడ్డి, గడ్డం శ్రీనివాస్, గంపల శ్రీనివాస్, శారద గంగుల దిలీప్, కవిత, తిరుమల, దివ్య, కోడూరు రవీందర్ గౌడ్, గడప శ్రీనివాస్, సమీ, మేకల నరసయ్య, అజయ్, సురేందర్ రెడ్డి, హాజీ, లాయిక్, రామిడి రాజిరెడ్డి,ఇమ్రాన్, బీరమ్ ఆంజనేయులు,గన్నురాజు రెడ్డి, కామ్రేడ్డి శ్రీధర్ రెడ్డి, మల్లేశం, మంద దిలీప్, బాణాల అరవిందు, జవ్వాజి అనిల్, ప్రశాంత్ రెడ్డి, లావణ్య, రంగనాయక్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, పులి ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై సబ్ కలెక్టర్ సమీక్ష

- పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి
- ప్రజలకు మెరుగైన సేవలందించడంలో నిర్లక్ష్యం వద్దు
- భూభారతి, సాదాబైనామా పురోగతిపై అధికారులతో సమీక్ష
- ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కల్లూరు, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ రిజిస్ట్రేషన్ స్లాట్లు, భూభారతి, రెవెన్యూ సదస్సులు, సాదాబైనామా క్రమబద్ధీకరణ పురోగతి, ప్రజల నుండి అందిన ఫిర్యాదు దరఖాస్తులు, మీ సేవా ధృవపత్రాల జారీ, ఎన్నికల క్లెయిమ్స్, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పీపీసీ కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎన్నికల సంబంధిత క్లెయిమ్స్‌ను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. మీ సేవా దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. భూభారతి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బ్రహ్మేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్, రెవెన్యూ శాఖ అధికారులు హరి ప్రసాద్, సుజాత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కచ్‌కు డైరెక్ట్ రైలు ప్రారంభించాలి

## - ఆర్. కృష్ణయ్యకు వినతి పత్రం అందజేసిన రితీష్ జాగీర్ధర్



**హైదరాబాద్, మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రాణి మిత్ర రమేష్ జాగీర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్యను ఆయన నివాసంలో కలిసి, హైదరాబాద్, సికింద్రాబాద్ నుండి భుజ్ లేదా గాంధీధామ్ (కచ్) వరకు డైరెక్ట్ రైలు సర్వీసును ప్రారంభించాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ రోజు ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో, సంస్థ ఉపాధ్యక్షుడు పారస్ జాగీర్దార్ మాట్లాడుతూ, కచ్ (భుజ్)కు నేరుగా రైలు సర్వీసును ప్రారంభించాలని కోరుతూ జాగీర్దార్ ఫౌండేషన్ వ్యవస్థాపక మంత్రి రిద్ధిష్ జాగీర్దార్ మరియు కోశాధికారి తోరల్ జాగీర్దార్, రాజ్యసభ ఎంపీ మరియు దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యుడు ఆర్. కృష్ణయ్యకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారని తెలిపారు. వినతిపత్రాన్ని సమర్పిస్తూ, రిద్ధిష్ జాగీర్దార్ ఇలా పేర్కొన్నారు: గుజరాత్‌లోని కచ్ మరియు దాని పరిసర ప్రాంతాల నుండి సుమారు 5 లక్షల మంది ప్రజలు హైదరాబాద్, సికందరాబాద్‌తో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలలో స్థిరపడ్డారు. వీరిలో కచ్ జైనులు, కచ్ పటేళ్లు, కచ్ బ్రాహ్మణులు, కచ్ గుర్జర్లు, గుజరాతీ పటేళ్లు, లేవా పటేళ్లు, కడ్వా పటేళ్లు మరియు ఇతరులు ఉన్నారు. వీరు మతపరమైన కార్యక్రమాలు, సామాజిక సమావేశాలు మరియు వివాహాల కోసం తమ కుటుంబాలతో కలిసి తరచుగా ఈ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. అంతేకాకుండా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ నుండి పెద్ద సంఖ్యలో తెలుగు మాట్లాడే ప్రజలు గుజరాత్‌లోని కచ్‌లో ఉన్న సంఘీ సిమెంట్స్, అదానీ పోర్ట్, కండ్లా పోర్ట్, నలియా ఎయిర్‌వేస్, టాటా పవర్ మరియు అదానీ పవర్ వంటి ప్రధాన పరిశ్రమలలో ఉపాధి పొందుతున్నారు. దురదృష్టవశాత్తు, హైదరాబాద్ మరియు కచ్ మధ్య ప్రత్యక్ష రైలు సర్వీసు లేకపోవడం వల్ల, ఈ ప్రయాణికులు అధిక ప్రయాణ ఛార్జీలను భరించాల్సి వస్తోంది మరియు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి గణనీయమైన సమయాన్ని వెచ్చించాల్సి వస్తోంది. ఈ ప్రజలు తమ మాతృభూమికి, పని ప్రదేశానికి చేరుకోవడానికి చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కచ్‌తో పాటు సికందరాబాద్ నుండి సోమనాథ్ వరకు ప్రతిరోజూ ఒక రైలును నడపాలని తోరల్ జాగీర్దార్ రాజ్యసభ ఎంపీని కూడా అభ్యర్థించారు. ఈ విషయమై గతంలో కూడా కచ్ కమ్యూనిటీ వారు మాజీ రైల్వే మంత్రి పీయూష్ గోయల్, సురేష్ ప్రభు, సి.కె. జాఫర్ షరీఫ్, బండరి దత్తాత్రేయ, కె. హెచ్. మునిప్పా, మాజీ రైల్వే సహాయ మంత్రి సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ కేంద్ర రైల్వే మంత్రి మమతా వెనర్జీ, దినేష్ త్రివేది, సురేష్ ప్రభు, మాజీ ఎస్‌సిఆర్ జనరల్ మేనేజర్ జి.ఎన్. అస్థానా, రవీంద్ర గుప్తా, వినోద్‌కుమార్ యాదవ్ తదితరులను కలిసి వినతిపత్రాలు సమర్పించారని ఆయన అన్నారు. గత సంవత్సరం ప్రస్తుత రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కూడా కలిసి, ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. గత 21 సంవత్సరాలుగా, ఈ విషయమై అనేక మంది మంత్రులకు, అధికారులకు వినతిపత్రాలు సమర్పించబడ్డాయి. ఆర్. కృష్ణయ్య వెంటనే రైల్వే మంత్రి గౌరవనీయులైన అశ్విన్ వైష్ణవ్‌కు లేఖ రాశారు, ఆయన ఈ విషయాన్ని రాజ్యసభలో లేవనెత్తుతానని హామీ ఇచ్చారు. కచ్, గుజరాతీ మరియు జైన వర్గాల వారి ఈ ప్రత్యేక అభ్యర్థనను వీలైనంత త్వరగా నెరవేర్చడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌కు ఒక ప్రత్యేక రైలును ప్రారంభించాలని తాను కోరుకుంటున్నానని, మరియు కచ్ ప్రజల ఈ చిరకాల డిమాండ్‌ను వీలైనంత త్వరగా నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# వినియోగదారులు సహకరించాలి: విద్యుత్ శాఖ విజ్ఞప్తి

**కల్లూరు, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరులోని 33/11 కెవి విద్యుత్ కేంద్రంలో శనివారం నిర్వహించనున్న మరమ్మత్తుల పనుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ మండల అధికారి మహేంద్ర బాబు తెలిపారు. ఈ మేరకు కల్లూరు, చంద్రుపట్ల, రఘునాథగూడెం, పుల్లయ్య బంజర, నారాయణపురం, లోకారం, కప్పలబంధం, లక్ష్మాతండా, జీడీపల్లి, వాచానాయక్ తండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. అత్యవసర మరమ్మత్తుల పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు, విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

- ఇందిరమ్మ ఇండ్ల పథకంతో కుటుంబాల్లో ఆనందం
- పట్టువస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ సుధారాణి



**కల్లూరు, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు ఖాన్ ఖాన్‌పేట గ్రామంలో సుమారు 25 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు తమ కలల గృహాలను నిర్మించుకుని ఆనందోత్సవాల మధ్య గృహప్రవేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పిట్టల నాగమణి కృష్ణ దంపతులు నిర్మించుకున్న నూతన గృహంలో ఈరోజు అంగరంగ వైభవంగా గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడో వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి వెంకటేశ్వరరావు దంపతులు పాల్గొని నూతన దంపతులకు పట్టువస్త్రాలు, తాంబూలం సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గృహం ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో నిండాలని, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య వేడుకను జరుపుకున్నారు.

# రేపటి బీఆర్ఎస్ కరీంనగర్ బంద్‌లో ప్రజలు పాల్గొనవద్దు: ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం పిలుపు

**కరీంనగర్ టౌన్ మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బీజేపీ నేతలు చేసిన దాడి పూర్తిగా ఆ రెండు పార్టీల మధ్య వ్యక్తిగత, రాజకీయ విభేదాలకు సంబంధించిన అంశమని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు. ఈ ఘటనను సాకుగా చూపి రేపు బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన కరీంనగర్ బంద్‌లో ప్రజలు ఎవరూ పాల్గొనవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య జరిగిన దాడి ఘటనతో సామాన్య ప్రజలకు ఎలాంటి సంబంధం లేదని, దీనిపై ప్రజలు స్పందించవలసిన అవసరం లేదని తెలిపారు.' 'రాజకీయ పార్టీల మధ్య విభేదాలను ప్రజలపై రుద్ది



బంద్‌లు నిర్వహించడం సరికాదు. వ్యాపారులు, విద్యార్థులు, కార్మికులు, కూలీలు తమ దైనందిన కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలిగించుకోవద్దు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించే బంద్‌లను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది" అని డా. సత్యం పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని తెలిపారు. అనవసర రాజకీయ రగడలతో ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నాన్ని ప్రజలే తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రేపు జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు యథావిధిగా కొనసాగాలని, ప్రజలు నిర్భయంగా తమ పనులు చేసుకోవచ్చని ఆయన భరోసా ఇచ్చారు.

# నూతన డీజీపీ సీవీ ఆనంద్‌తో ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం భేటీ: పీఎంజే జ్యువెలర్స్ ఘటన దర్యాప్తు వేగవంతం చేయాలని వినతి

**హైదరాబాద్ మే 8(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా నియమితులైన సీవీ ఆనంద్ ని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం గురువారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం డీజీపీతో సమావేశమై జిల్లాలోని పలు అంశాలపై చర్చించారు. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన పీఎంజే జ్యువెలర్స్ ఘటనకు సంబంధించిన వివరాలను డీజీపీ



దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తును మరింత వేగవంతం చేసి, నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని డీజీపీని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల్లో భద్రతా భావం పెంపొందించేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా అభినందించారు. డీజీపీ సీవీ ఆనంద్ సానుకూలంగా స్పందించి, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు డా. సత్యం పేర్కొన్నారు.

# మంత్రి పొంగులేటి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

- కల్లూరు అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం
- ప్రజాసేవలో భాగంగా సేవా కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు






**కల్లూరు, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాధురి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కల్లూరు అంబేద్కర్ సెంటర్‌లోని మెయిన్ రోడ్డుపై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేస్తూ మంత్రి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు దారావత్ రవికుమార్, రోజా దంపతులకు కూడా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు యాస నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు, దాసరి సుధారాణి, గుండ్ల పుల్లారావు, కల్లూరు టౌన్ ప్రెసిడెంట్ ఉస్మాన్, పేరువంచ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి, జంగం నరసింహారావు, బైర్ల కాంతారావు, కుసునూరు బాల, కుంచాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుర్, అమ్మాపురం బస్టాండ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు


- తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ పర్యవేక్షణలో ఏర్పాటు
- సెల్ ఫోన్‌లో సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న ఎస్ఐ
- ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలి

**తొర్రూరు ప్రతినిధి, మే 8(పీసీడబ్ల్యూ న్యూస్):** తొర్రూరు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ ప్రధాన రహదారులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తొరూర్ ఎస్సై జి ఉపేందర్ తెలిపారు. మండలంలోని గుర్తుర్ మరియు అమ్మాపురం గ్రామపంచాయతీలలో ప్రధాన రహదారిలో గల బస్టాండ్ ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని విన్నవించారు. సీసీ కెమెరాల వల్ల క్రైమ్ రేటు తగ్గించడమే కాకుండా ఎవరైనా ఇతరులు గ్రామంలోకి వచ్చిన మైనర్ బాలబాలికలు వాహనాలను నడుపుతూ కనిపించిన అలాగే ఇతర అక్రమాలను అరికట్టేందుకు బస్టాండ్ ప్రాంతాలలో మందుబాబుల ఆట కట్టించేందుకు కూడా సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.



ఏదైనా అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరి వైపు పొరపాటు ఉన్నదో కూడా ప్రమాదం ఎలా జరిగిందనేది సీసీ కెమెరాలు చూసుకోవచ్చని అన్నారు. గంజాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ఒక లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలై గొడవలు పడినప్పటికీ సీసీ కెమెరాల రికార్డును పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గ్రామాలలో ప్రధాన రహదారులలో మాత్రమే సీసీ కెమెరాలు శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగిందని మరికొన్ని సీసీ కెమెరాలు గ్రామాలలో ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే సీసీ కెమెరాలు పని తీరును కూడా సెల్ఫోన్లో పరిశీలించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని గ్రామాలలో ఏవైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు సీసీ కెమెరాలు పరిశీలిస్తే పూర్తి వివరాలు బయటికి వస్తాయని అన్నారు ఇప్పటికైనా గ్రామంలోని మైనర్






విద్యార్థిని విద్యార్థులు ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాల్లో తల్లిదండ్రులకు చెప్పకుండా తీసుకువెళ్లడం గాని చేయకూడదని ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తల్లిదండ్రులతో పాటు చిన్నారులకు కూడా ఇబ్బందేనని తల్లిదండ్రులు కూడా మైనర్ విద్యార్థులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా చూసుకోవాలని దీనివల్ల నష్టపోయేది మైనర్ విద్యార్థుల తల్లిదండ్రులు అని సూచించారు. ప్రతి ఒక్క వాహనదారుడు ఇంటి నుండి బయలుదేరే ముందు తలకు రక్షణగా హెల్మెట్ ధరించి బయటికి వెళ్లాలని హెల్మెట్ లేక ప్రమాదాలలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నారని గుర్తు చేశారు.

# ఎమ్మెల్యేలపైనే హత్యాయత్నం

- బిజెపి నాయకులకు సమంజసమేనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కవడం నిజం కాదా?...
- దమ్ముంటే అభివృద్ధి చూపించు... గుండా గిరి కాదు..
- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి..



**రామడుగు మే 08(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో గత రెండు రోజుల క్రితం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంను బిజెపి కార్యకర్తలు కార్పొరేటర్లు ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసం అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంటల జితేందర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం రామడుగు మండల కేంద్రంలోని ఏవీఎస్ ఫంక్షన్ హాల్ లో పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్లో బంగారు నగల షాపులో ఐదుగురు సభ్యుల దొంగల ముఠా పట్టపగలే గన్నులతో బెదిరించి దోచుకెళ్ళారు. ఈ ఘటన జరిగిన స్థలం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఇంటికి కనీసం 200 గజాల దూరంలో జరగడంపై నగరంలో పోలీసులు రక్షణ ఎక్కడుందని ప్రశ్నించారు.. కరీంనగర్ లో ఎప్పుడైనా ఇప్పటివరకు గన్ కల్చర్ ఉందా అని ప్రశ్నించారు. బిజెపి గుండాగిరిలతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి ఎమ్మెల్యే లు గంగుల కమలాకర్ పాడి కౌశిక్ రెడ్డి లపై హత్యాయత్నం ఘటనను ఖండిస్తున్నామని అన్నారు. ఒక ఎంపీగా కేంద్రమంత్రిగా ఉన్నత పదవిలో ఉండి కరీంనగర్ కు ఏమి అభివృద్ధి చేశావో చూపించు అని సవాల్ విసిరారు.. సీఎం కేసీఆర్ ఉన్నప్పుడు గంగుల కమలాకర్ మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో కరీంనగర్ ను స్మార్ట్ సిటీ కింద ఎంపిక చేసి అభివృద్ధి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

- క్రిమినల్ కేసు నమోదు చేసి వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేస్తాం: ఎస్.ఐ. సతీష్.

**చిట్యాల, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రాణాల మీదకు తీసుకురావద్దని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ. సతీష్ హెచ్చరించారు. చిట్యాల మండల పరిధిలోని జడలపేట శివారులో జరిగిన ట్రాక్టర్ ప్రమాదానికి సంబంధించి వివరాలను ఆయన వెల్లడించారు. జడలపేట గ్రామానికి చెందిన జీనుకుల శ్రీనివాస్ రావు (55) అనే వ్యక్తి వ్యవసాయ పనుల నిమిత్తం జాడలపేట శివారులో ఉన్న మిన్నాపూర్ రమేష్ పొలానికి వెళ్లి పక్క పొలం లో ఉన్న వేప చెట్టు కింద బిక్కనూరి మొగిలితో కలిసి మాట్లాడుతుండగా, బిక్కనూరి మొగిలి పత్తి నీ ట్రాక్టర్ తో పీకిస్తూ ఉండగా అట్టి ట్రాక్టర్ అజాగ్రత్తగా అతివేగంతో వచ్చి వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ రావు తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మరణించగా, మొగిలికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుని భార్య ఇందిర ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

**ఇకనిందితులపై చర్యలు**

ఈ ఘటనలో ట్రాక్టర్



నడిపిన ఇద్దరు వ్యక్తులు (ఎ1 మరియు ఎ2) మైనర్లుగా గుర్తించబడ్డారు, వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే, మైనర్లు అని తెలిసి కూడా వారికి వాహనాన్ని అప్పగించిన యజమాని కొమిరె శ్రీనివాస్ r/o నైన్ పాక పై కూడా పోలీసులు కఠినమైన కేసు నమోదు చేశారు.

**ఎస్.ఐ. సతీష్ హెచ్చరిక**

ఈ సందర్భంగా ఎస్.ఐ. సతీష్ మాట్లాడుతూ.. "తల్లిదండ్రులు లేదా వాహన యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం. మీ అజాగ్రత్త వల్ల అమాయకుల ప్రాణాలు పోతున్నాయి. మైనర్లకు వాహనాలు ఇస్తే, వాహన యజమానులను కూడా బాధ్యులను చేస్తూ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడమే కాకుండా భారీ జరిమానాలు విధిస్తాం" అని స్పష్టం చేశారు.

# పత్తికొండ అంగన్వాడీ కేంద్రాల్లో అవకతవకలపై బీజేపీ ఆగ్రహం

**- జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ..తక్షణ విచారణకు డిమాండ్**




**పత్తికొండ మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పత్తికొండ మండలంలోని కొన్ని అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతున్న అవకతవకలు, నిర్లక్ష్యంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కర్నూలు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలు గత ఐదు నెలలుగా నిర్దిష్ట సమయాలకు తెరవడం లేదని ఆరోపించారు. కొంతమంది టీచర్లు విధులకు హాజరుకాకుండా ఆయాలకే బాధ్యతలు అప్పగించి వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందాల్సిన బాల సంజీవని కిట్లు, బాలామృతం తదితర పౌష్టికాహారం సరైన విధంగా పంపిణీ కావడం లేదని, రికార్డుల్లో కూడా తారుమారులు జరుగుతున్నాయని విమర్శించారు. అలాగే కొంతమంది సిబ్బంది విధులను విస్మరించి, సెలవులు నమోదు చేయకుండా రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఆరోపించారు. సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఎమ్మార్వోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేసింది. విధులకు హాజరుకాని సిబ్బంది, రాజకీయాల్లో పాల్గొంటున్న టీచర్లు, ఆయాలపై విచారణ జరిపించాలని కోరింది. అలాగే సీడీపీఓ కార్యాలయ పనితీరు, సూపర్వైజర్ల బాధ్యతారాహిత్యంపై కూడా చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో సమయపాలన కచ్చితంగా అమలు చేసి, బాల సంజీవని కిట్లు, బాలామృతం వంటి పౌష్టికాహారం పారదర్శకంగా పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోదిపల్లి మలతి తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలు, గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

**• పత్తికొండ, తుగ్గలి, వెల్దుర్తి మండలాల్లో సందడి • నూతన వధూవరులకు ఆశీర్వాదాలు • గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు**





**పత్తికొండ మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పలు గ్రామాల్లో నిర్వహించిన వివాహ వేడుకలు మరియు గృహప్రవేశ కార్యక్రమాలకు పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ హాజరై సందడి చేశారు. వెల్దుర్తి మండలం రత్నపల్లి గ్రామానికి చెందిన శివ శంకరయ్య శెట్టి కుమార్తె వివాహానికి కర్నూల్‌లోని ఎం.ఆర్.సి కన్వెన్షన్ హాల్‌లో పాల్గొన్నారు. అలాగే వెల్దుర్తి పట్టణానికి చెందిన శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహానికి వి.సి.ఎన్ కన్వెన్షన్ హాల్‌లో హాజరయ్యారు. చెరుకులపాడు గ్రామానికి చెందిన బండారు మల్లయ్య కుమార్తె వివాహానికి కూడా పాల్గొన్నారు. తుగ్గలి మండలంలో వైఎస్ఆర్ పార్టీ మాజీ ఎంపీపీ జొన్నగిరి ఎర్ర నాగప్ప కుమారుడు వివాహానికి ప్రజ్ఞ స్కూల్‌లో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అదేవిధంగా జొన్నగిరి గ్రామానికి చెందిన కరణం మంజునాథ కుమార్తె వివాహానికి ముహూర్తం రోజున హాజరయ్యారు. పెండేకల్ గ్రామానికి చెందిన గిరిపోగుల రంగన్న కుమారుడు వివాహానికి పిండకల్‌లో, అలాగే రామకొండ చిన్నహుల్తి గ్రామానికి చెందిన రాంకొండ భూపాల్ రెడ్డి కుమారుడు వివాహానికి కూడా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తుగ్గలి మండలం రాంపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకుడు వనమాల సుంకప్ప నూతన గృహప్రవేశ ఆహ్వానానికి కూడా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "తాలీం ఏ హునర్"తో ముస్లిం విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ ఇంటర్ విద్య



**ప్రొద్దుటూరు మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ముస్లిం విద్యార్థులకు ఉచిత రెసిడెన్షియల్ కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యను "తాలీం ఏ హునర్" కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్, షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వి.ఎస్. ముక్తియార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ముక్తియార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, విద్యా రంగంలో సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్ ఆధ్వర్యంలో మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, ప్రభుత్వ సలహాదారు షరీఫ్ సహకారంతో ఈ కార్యక్రమం అమలులోకి వచ్చిందన్నారు. 10వ తరగతిలో స్టేట్ సిలబస్‌లో 450కు పైగా మార్కులు లేదా సీబీఎస్ఈలో 75 శాతం మార్కులు సాధించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముస్లిం విద్యార్థులు ఈ నెల 12వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 250 మంది విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మే 17న జిల్లా కేంద్రాల్లో మ్యాథ్స్, ఫిజిక్స్, నేచురల్ సైన్స్ అంశాలపై ఓఎంఆర్ విధానంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పేద ముస్లిం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాబయ్య, టిడిపి నాయకులు ఖలీల్, అయూబ్ ఖాన్, జనసేన నాయకులు జిలానీ బాష తదితరులు పాల్గొన్నారు.

# అలసటగా ఉందా? రక్తహీనత కావచ్చు – జాగ్రత్తలు తప్పనిసరి



**విడపనకల్ మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** -శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గిపోవడం వల్ల కలిగే అనీమియా (రక్తహీనత) ప్రస్తుతం అనేకమందిని ప్రభావితం చేస్తున్న ప్రధాన ఆరోగ్య సమస్యగా మారింది. పోషకాహార లోపం కారణంగా శరీరానికి తగినంత ఆక్సిజన్ అందక బాధితులు అలసట, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. రక్తహీనతకు ముఖ్య కారణాల్లో ఐరన్, విటమిన్ బీ12, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాలు సరిపడా లభించకపోవడం ప్రధానంగా నిలుస్తోంది. మహిళల్లో అధిక రక్తస్రావం, ముఖ్యంగా నెలసరి సమయంలో రక్తనష్టం, అలాగే ప్రమాదాల వల్ల రక్తం కోల్పోవడం కూడా కారణాలుగా పేర్కొంటున్నారు. అదనంగా కిడ్నీ సమస్యలు, థైరాయిడ్ లోపాలు, కడుపులో నులిపురుగుల ఇన్ఫెక్షన్లు వంటి ఇతర వ్యాధులు కూడా రక్తహీనతకు దారితీస్తాయి. ఈ సమస్యతో బాధపడుతున్న వారిలో తరచూ నీరసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ముఖం వెలవెలబోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రక్తహీనతను నివారించేందుకు పోషకాహారం అత్యంత కీలకం. రోజువారీ ఆహారంలో పాలకూర, గోంగూర వంటి ఆకుకూరలు, బెల్లం, ఖర్జూరం, గుడ్లు వంటి ఐరన్ సమృద్ధిగా ఉన్న ఆహారాలను చేర్చుకోవాలి. సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు వైద్యుల సలహా మేరకు ఐరన్ మాత్రలు వాడటం అవసరం అని వైద్యులు సూచిస్తున్నారు.

# వ్యవసాయ యాంత్రికరణ పథకం (ఎస్.ఎం.ఎ.ఎం)లో రాయితీతో పనిముట్లు



**లింగాల మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని అర్హులైన రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పథకం (ఎస్.ఎం.ఏ.ఎం) కింద రాయితీతో వ్యవసాయ పనిముట్లు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తోంది. 5 ఎకరాల లోపు భూమి కలిగిన సన్న, చిన్న, కారు రైతులకు 50 శాతం రాయితీ, 5 ఎకరాల పైబడిన రైతులకు 40 శాతం రాయితీతో వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు అందించనున్నట్లు తెలిపారు. వ్యక్తిగత పనిముట్ల కోసం ఒక్కో రైతుకు గరిష్టంగా రూ.50,000 వరకు రాయితీ లభించనుంది. ఇద్దరు పనిముట్ల వరకు పొందే అవకాశం కల్పించబడింది. ఈ పథకం ద్వారా వ్యక్తిగత పనిముట్లు, విత్తడంనాటడం యంత్రాలు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, పంట నూర్పిడి యంత్రాలు, పంట అనంతర విలువ జోడింపు పరికరాలు, ఎండు గడ్డిమేత పరికరాలు వంటి తొమ్మిది వర్గాల యంత్రాలను అందించనున్నారు. అర్హత ప్రమాణాల ప్రకారం భూమి కలిగిన రైతులు లేదా ఆర్.ఓ.ఎఫ్.ఆర్ రైతులు, గత మూడు సంవత్సరాలలో పంట నమోదు చేసిన వారు, కౌలు రైతులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే 202425 సంవత్సరంలో ఇప్పటికే రాయితీతో పనిముట్లు పొందిన వారు ఈసారి అర్హులు కారు. రైతులు తమ సమీప రైతు సేవా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు లేదా ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే నేరుగా ఆన్‌లైన్‌లో https://eseed.ap.gov.in/FM/ అనే లింకు ద్వారా కూడా నమోదు చేసుకునే అవకాశం ఉంది. దరఖాస్తుల చివరి తేదీ మే 19, 2026గా నిర్ణయించారు. లబ్ధిదారులను లాటరీ విధానంలో ఎంపిక చేసి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రివర్యుల ఆమోదంతో జాయింట్ కలెక్టర్ మంజూరు పత్రాలు జారీ చేస్తారు. ఎంపికైన రైతులు వ్యవసాయ శాఖ అనుమతి పొందిన లైసెన్స్ కలిగిన డీలర్ల నుంచే యంత్రాలను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సన్న, చిన్న రైతులు మరియు మహిళా రైతులకు యాంత్రికరణను ప్రోత్సహించి కూలీల కొరతను అధిగమించడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మరింత సమాచారం కోసం రైతులు సమీప రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

# నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా ప్రారంభం




**మార్కాపురం, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మార్కాపురం నెహ్రూ బజార్‌లోని శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం పరిసరాల్లో వెలసిన శ్రీ చంద్రమౌళీశ్వర దేవాలయంలో నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నూతన ధ్వజ స్తంభాన్ని పట్టణ పురవీధులలో ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. బ్రహ్మర్షి మైలటూరి రవిశంకర్ శర్మ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవంలో గురువారం గణపతి పూజ, రుద్రాభిషేకం, గోపూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ధాన్యాధివాసం, జలాధివాసం, పుష్పాధివాసం కార్యక్రమాలు జరుగనున్నాయి. శనివారం ఉదయం 9.30 గంటలకు ధ్వజ స్తంభ ప్రతిష్ట, అనంతరం ఉదయం 11.30 గంటలకు పూర్ణాహుతి నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు అన్నప్రసాద వితరణ చేపట్టనున్నట్లు మందిరం కార్యదర్శి గోపాలుని హరిహరరావు తెలిపారు. మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ కుమారులు పేరం రమేష్, ఆయన ధర్మపత్ని ఉమాదేవి ధ్వజ స్తంభ నిర్మాణానికి భూరి విరాళం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని మందిరం కోశాధికారి పీఎల్ఎన్వీ నాగరాజు [illegible]. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పీఎల్పీ ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే మందిరం కమిటీ సభ్యులు చీతిరాల పవన్, కృష్ణమోహన్, గోపిశెట్టి కొండయ్య, విజయ్, కరీం, వెంకటేశ్వరరెడ్డి, మధు, సాయిబాబా, మహిళా కమిటీ సభ్యులు, యువజన సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మందిరం మేనేజర్ అంగం సతీష్ నాయుడు కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

# రక్తదానం తలసేమియా చిన్నారులకు ప్రాణదానం

**ఏసీపీ రమణమూర్తి, ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం**

**రక్తదానంపై మా సహకారం ఉంటుంది**

**సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం**









**ఖమ్మం ప్రతినిధి, మే 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రక్తదానం తలసేమియా చిన్నారులకు ప్రాణదానమని ఏసీపీ రమణమూర్తి, ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం అన్నారు. 'తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం ఎక్కించడం ముఖ్యం. రక్తదానం విషయంలో మా సహకారం ఉంటుందని అన్నారు. ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం నగరంలోని ఓ హోటల్ నందు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ... సంకల్ప స్వచ్ఛంద సంస్థతో తనకు అనుబంధం ఉందని, తలసేమియా పిల్లల కోసం సంకల్ప స్వచ్ఛంద సంస్థకు పలుమార్లు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా శిబరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తలసేమియా చిన్నారులకు రక్తం కావాలంటే పోలీస్ శాఖ తరుపున తాము సహకరిస్తామని పేర్కొన్నారు. ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు జీవితంలో మంచిగా చదువుకుని, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రక్తదానంతో పాటు ఇతర ఏ అంశంలోనైనా తమ సహకారం పిల్లలకు ఉంటుందని పేర్కొన్నారు. తలసేమియా అనేది జన్యుపరమైన వ్యాధి అని, దీనిని దృష్టిలో పెట్టుకుని గర్భిణిలు రొటీన్ హిమోగ్లోబిన్, ఎలక్ట్రోఫోరోసిస్ టెస్ట్ చేయించుకోవాలని సూచించారు. దీని వల్ల మనది ఏ రకమైన హిమోగ్లోబిన్ అనేది తెలుస్తుందని, ఈ టెస్ట్‌కు ఎక్కువ డబ్బులు కూడా ఖర్చు కావని తెలిపారు. పెళ్లికి ముందు కూడా స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు. ఏఆర్ ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ చిన్నారులను మాములు మనుషులుగానే చూడాలని, వారికి అవసరమైన మందులు, రక్తం అందిస్తూనే వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని అన్నారు. ఇందుకు తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. చిన్నారులకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన 'వివాహనికి ముందు హెచ్‌బిఏ2 టెస్ట్' స్కిట్ ఆకట్టుకుంది. అలాగే చిన్నారులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. చిన్నారులకు అవసరమైన రక్తదానం, చికిత్సలకు ఆర్థికసాయం చేసిన దాతలను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తలసేమియా వ్యాధి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంస్థతో కలిసి పని చేస్తామని టీఎంసీ జి.సుజాత రాణి అన్నారు. సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణ మూర్తి, సతీష్ నారాయణ చౌదరి, మానస, బివిఎన్ కృష్ణ, నరేష్, లక్ష్మీదీపా, శ్రావణి, మెప్మా ఖమ్మం సీవో ద్రౌపది, సంస్థ బాధ్యులు పి.పావ ని, పి.రవిచందర్, పి.ఉదయ్ భాస్కర్, పి.వంశీ కిరిటీ, పి.ప్రియ, అనురాధ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సతీలీలావతితో ఏంచెప్పాలనుకున్నారో..?

## రొటీన్ కథతో బోరింగ్ సినిమా

దాదాపు పదిహేనేళ్ళ క్రితం 'అందాల రాక్షసి' తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఉత్తరాఖండ్ బ్యూటీ లావణ్య త్రిపాఠి ఇవాళ తెలుగువారింటి కోడలు. కథానాయకుడు వరుణ్ తేజ్ తో ఆమె వివాహం 2023లో అయ్యింది. పెళ్ళికి ముందు లావణ్య త్రిపాఠి ఉమెన్ సెంట్రిక్ మూవీ 'హ్యాపీ బర్త్ డే' చేసింది. పెళ్ళి తర్వాత మరోసారి అదే తరహాలో 'సతీ లీలావతి' సినిమాలో టైటిల్ రోల్ ప్లే చేసింది. అప్పట్లో 'హ్యాపీ బర్త్ డే' ఆమెకు చేదు అనుభవాన్ని అందించింది. మరి ఇప్పుడు 'సతీ లీలావతి' ఎలాంటి అనుభవాన్ని అందించిందో చూద్దాం. చిన్నప్పటి నుండి తల్లిదండ్రులు (పవిత్ర లోకేష్, నరేశ్) చీటికీమాటికి కీచులాడుకోవడంతో చిన్నారి లీల (లావణ్య త్రిపాఠి) మానసికంగా బాగా డిస్టర్బ్ అవుతుంది. పెరిగి పెద్దయ్యాక సైకియాట్రిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) ఆమెలో కాన్ఫిడెన్స్ లెవల్స్ పెంచుతాడు. సేతులోని గుడ్ క్వాలిటీస్ నచ్చి అతన్నే ఆమె పెళ్ళాడుతుంది. సేతు కారణంగా ఆమె మూడేళ్ళలో స్టార్ డైరెక్టర్ గా ఎదుగుతుంది. అక్కడ నుంచే ఆమె కష్టాలు మొదలవుతాయి. భార్య షూటింగ్స్ బిజీలో తనను పట్టించుకోక పోవడంతో సేతు డిప్రెషన్ కు లోనవుతాడు. ఆ సమయంలో నర్స్ నికోలా సెబాస్టియన్ (మడోన్నా సబాస్టియన్) కు దగ్గరవుతాడు. భార్యకు విడాకులిచ్చి... నికోలాను పెళ్ళి చేసుకోవాలని సేతు అనుకుంటాడు. ఆ విషయాన్ని లీలకు చెప్పినప్పుడు ఆమె ఎలా రియాక్ట్ అయ్యింది? ప్రేమించి మరి పెళ్ళి చేసుకున్న భర్త దూరం అవుతాడని తెలిసి ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంది? ఈ ప్రేమజంట విడిపోయిందా? తప్పులు దిద్దుకుని జీవితాన్ని కొనసాగించిందా? దానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటీ? అనేదే ఈ సినిమా కథ. చిన్న చిన్న కారణాల వల్ల భార్య భర్తలు విడిపోవడం చూస్తున్నాం. ఈ కథలోనూ అలాంటి సిల్లీ రీజనే దర్శకుడు తీసుకున్నాడు. భార్య దర్శకురాలని తెలిసి, ఆమె తనకు తగినంత సమయం ఇవ్వలేదని గుర్తించి, అదీ సైకాలజిస్ట్ అయిన ఓ వ్యక్తి అదే కారణంతో ఆమెకు విడాకులు ఇవ్వాలను కోవడం సిల్లీగా అనిపిస్తుంది. విడాకులు తీసుకోబోతున్న ప్రేమజంట అనేది ఈ



మూవీలోని బేసిక్ పాయింట్! అందుకు కారణంగా చూపించిన పాయింట్ చాలా బలహీనంగా ఉండటంతో ఆ తర్వాత వచ్చే ఏ సన్నివేశాలతోనూ ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని పరిస్థితి నెలకొంది. భార్యాభర్తలు ఎలాంటి అభిప్రాయభేదాలు ఉన్నా కలిసి కాపురం చేయాలంటూ లీల తల్లిదండ్రులనే దర్శకుడు ఉదాహరణగా చూపుతాడు. ఈ పాయింట్ ఎన్నో సినిమాలలో చూపించిందే! అందులో కొత్తదనం లేదు. భార్యను అపార్థం చేసుకుని దూరం అవ్వాలనుకున్న భర్త తిరిగి తప్పు తెలుసుకుని భార్యకు దగ్గరయ్యే కథలు కోకొల్లలుగా వచ్చాయి. కాకుంటే ఇందులో హీరోయిన్ డైరెక్టర్. ఆమె ప్రొఫెషన్ ను బేస్ చేసుకుని కొన్ని కామెడీ సీన్ ను దర్శకుడు తాతినేని సత్య తెరకెక్కించాడు. కానీ ఆ సన్నివేశాలు పేలవంగా ఉండి, ప్రేక్షకుడి సహనాన్ని పరీక్షించాయి. దాంతో సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఏదో కంగాళీగా సాగినట్టే అనిపిస్తుంది. నటీనటుల విషయానికి వస్తే లావణ్య త్రిపాఠి తెరమీద అందంగా ఉంది. కథానుగుణంగా యాక్షన్ సీన్స్ కూడా చేసింది. కాకపోతే సెంటిమెంట్ సీన్స్ పండించలేకపోయింది.

# పల్లెటూరు ప్రేమకథ..

# 'గోదారి గట్టుపైన'

మేం ఫేమస్ చిత్రంతో యూత్ ఆడియెన్స్‌కు చేరువైన సుమంత్ ప్రభాస్, సుదీర్ఘ విరామం తర్వాత నటించిన తాజా చిత్రం 'గోదారి గట్టుపైన'. ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే గోదావరి తీర ప్రాంత నేపథ్యంలో, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే సున్నితమైన భావోద్వేగాల మధ్య దర్శకుడు సుభాష్ చంద్ర ఈ చిత్రంను తెరకెక్కించారు. కోనసీమలోని ఓ మారుమూల గ్రామంలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసే శ్యామ్ బాబు (జగపతిబాబు)కు తన కూతురు మాయ (నిధి ప్రదీప్) అంటే ప్రాణం. ఆమె సంతోషమే తన ప్రపంచంగా బ్రతుకుతుంటాడు. అయితే, మాయ జీవితంలోకి ఆటో డ్రైవర్ రాజు (సుమంత్ ప్రభాస్) ప్రవేశించడంతో కథ మలుపు తిరుగుతుంది. వీరిద్దరి మధ్య చిగురించిన ప్రేమ, భిన్నమైన సామాజిక నేపథ్యాల కారణంగా తండ్రీకూతుళ్ల మధ్య ఎలాంటి సంఘర్షణకు దారితీసింది? చివరకు ప్రేమ గెలిచిందా లేక తండ్రి బాధ్యత గెలిచిందా? అనేదే ఈ చిత్ర ప్రధానాంశం. తెలంగాణ యాసకు అలవాటు పడిన సుమంత్, ఈ సినిమాలో గోదావరి యాసను ఎంతో సహజంగా పలికించి ఆశ్చర్యపరిచారు. ఆటో డ్రైవర్
పాత్రలో ఆయన నటన పరిణతి చెందింది. కూతురి భవిష్యత్తు కోసం ఆరాటపడే సగటు తండ్రి పాత్రలో జగపతిబాబు మరోసారి తన నటనా విశ్వరూపాన్ని ప్రదర్శించారు. సినిమాకు ఆయనే ప్రధాన బలం. తొలి సినిమా అయినప్పటికీ, భావోద్వేగపూరితమైన సన్నివేశాల్లో నిధి చక్కటి ప్రతిభ కనబరిచారు. నెల్లూరు సుదర్శన్ మార్క్ కామెడీ సినిమాకు పెద్ద ఎసెట్. బోరింగ్ సీన్స్‌లో కూడా తన పంచ్‌లతో థియేటర్‌లో నవ్వులు పూయించారు. దర్శకుడు సుభాష్ చంద్ర పాత కథనే తీసుకున్నప్పటికీ, దానికి భావోద్వేగాలను అద్ది తెరకెక్కించిన తీరు బాగుంది. సాయి సంతోష్ సినిమాటోగ్రఫీ గోదావరి అందాలను, పల్లెటూరి వాతావరణాన్ని వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించింది. నాగవంశీ అందించిన నేపథ్య సంగీతం సన్నివేశాలను ఎలివేట్ చేయడంలో సక్సెస్ అయింది. సినిమా



ప్రథమార్థం ప్రేమకథ మరియు కామెడీతో సరదాగా సాగిపోతుంది. సెకండాఫ్ పూర్తిగా ఎమోషన్స్ మీద ఆధారపడింది. కొన్ని చోట్ల కథ నెమ్మదించినట్లు అనిపించినా, క్లైమాక్స్ వైపు వెళ్లేకొద్దీ తండ్రీకూతుళ్ల బంధం ప్రేక్షకులను కదిలిస్తుంది. 'అమ్మ బాగుంటేనే ఇల్లు బాగుంటుంది', 'అతను ఫ్యాక్టరీకి కాదు.. కుటుంబానికి సెక్యూరిటీ గార్డ్' వంటి సంభాషణలు మనసును హత్తుకుంటాయి. మొత్తానికి 'గోదారి గట్టుపైన' ఎటువంటి ఆర్భాటాలు లేకుండా సాగే ఒక స్వచ్ఛమైన కుటుంబ కథా చిత్రం. వేసవి సెలవుల్లో కుటుంబంతో కలిసి చూడదగ్గ ఒక పాజిటివ్ ఫ్యామిలీ డ్రామాగా దీనిని అభివర్ణించవచ్చు.

# బాలయ్యతో జత కట్టనున్న బాలీవుడ్ బ్యూటీ

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ గోపీచంద్ మలినేనిల కాంబినేషన్‌లో రాబోతున్న ఎన్‌బీకే111 సినిమా గురించి వస్తున్న ఈ లేటెస్ట్ అప్‌డేట్ నందమూరి అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఈ చిత్రంలో బాలయ్యతో బాలీవుడ్ బ్యూటీ నర్గీస్ ఫఖ్రీ జతకట్టనున్నట్టు సమాచారం. మరోవైపు, 'వీరసింహారెడ్డి' వంటి మాస్ హిట్టు తర్వాత బాలయ్య, గోపీచంద్ వీరిద్దరూ కలుస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. గతంలో గోపీచంద్ మలినేని సినిమాల్లోని ఐటెం సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో మనకు తెలిసిందే. ఈసారి ఆ జోరును మరింత పెంచేందుకు బాలీవుడ్ నటి నర్గీస్ ఫఖ్రీని రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. 'రాక్ స్టార్' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నర్గీస్, బాలయ్య ఎనర్జీకి తోడైతే స్క్రీన్ పై గ్లామర్ అండ్ మాస్ విజువల్స్ అదిరిపోతాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఒక స్టూడియోలో ఈ పాట కోసం చిత్ర బృందం ఒక భారీ సెట్‌ను నిర్మించింది. సమాచారం ప్రకారం, ఈ పాట షూటింగ్ ఈ రోజు (మే 8) నుంచే ప్రారంభం కానుంది. తమన్ అదిరిపోయే మాస్ ట్యూన్ ఇచ్చారని, బాలయ్య తనదైన సిగ్నేచర్ స్టెప్పులతో రచ్చ చేయబోతున్నారని టాక్. గోపీచంద్ మలినేని కూడా బాలయ్యను పక్కా మాస్ యాక్షన్ అవతారంలో చూపించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.







# రామ్ చరణ్ 'పెద్ది' సెట్స్ పై చిరంజీవి సందడి...!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, యువ దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. ఈ సినిమా సెట్స్‌పై తాజాగా మెగాస్టార్ చిరంజీవి సందడి చేశారు. ఈ విషయాన్ని దర్శకుడు బుచ్చిబాబు సోషల్ మీడియా ద్వారా పంచుకుంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిరంజీవి సెట్‌ను సందర్శించినప్పటి వీడియోను ఆయన షేర్ చేశారు.
ఈ సందర్భంగా బుచ్చిబాబు ఓ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. చిరంజీవిని ఉద్దేశిస్తూ, "పెద్ది సెట్స్‌లో బాస్ మరియు నా గురువు. ఇది నా జీవితంలో అత్యుత్తమ జ్ఞాపకాలలో ఒకటి. అవును.. 'పెద్ది' స్ఫూర్తితో నేను కూడా కొంచెం కండలు పెంచాను" అని పేర్కొన్నారు. తన అభిమాన హీరో, గురువు సెట్‌కు రావడంతో బుచ్చిబాబు ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, చిరంజీవితో పాటు దర్శకుడు సుకుమార్ కూడా 'పెద్ది' సెట్స్ ను సందర్శించారు.
రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటున్న ఈ భారీ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి ఈ చిత్రాన్ని జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# నేను చనిపోలేదు..

## ఆరోగ్యంగా, సంతోషంగా ఉన్నా: శక్తి కపూర్




ప్రముఖ బాలీవుడ్ నటుడు శక్తి కపూర్ (73) తన మరణంపై సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న వదంతులను తీవ్రంగా ఖండించారు. తాను ఆరోగ్యంగా, సంతోషంగా ఉన్నానని స్పష్టం చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను విడుదల చేశారు. ఈ తప్పుడు ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు."అందరికీ నమస్కారం. నా మరణం గురించి వస్తున్న వార్తలన్నీ అబద్ధం. నేను ఆరోగ్యంగా, ఆనందంగా ఉన్నాను. దయచేసి ఆ వార్తలను పట్టించుకోవద్దు" అని శక్తి కపూర్ తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఈ విషయంపై తాను సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయబోతున్నానని, ఇలాంటివి చేయడం మంచిది కాదని ఆయన హితవు పలికారు. ఈ వీడియో చూసిన ఆయన అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ కామెంట్లు పెట్టారు.కాగా, నాలుగు దశాబ్దాల సినీ కెరీర్‌లో శక్తి కపూర్ ప్రతినాయకుడిగా, హాస్యనటుడిగా సుమారు 700 చిత్రాలలో నటించి తనదైన ముద్ర వేశారు. 'రాజా బాబు', 'అందాజ్ అప్నా అప్నా', 'హంగామా', 'మాలామాల్ వీక్లీ' వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలు ఆయన ఖాతాలో ఉన్నాయి.

# ఎన్నారై మోసం కేసు..

## నటి అషురెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

పెళ్లి పేరుతో ఎన్నారై వ్యాపారవేత్తను మోసం చేశారన్న ఆరోపణలపై నమోదైన క్రిమినల్ కేసులో సినీ నటి అషురెడ్డికి (వెంకట అశ్వినిరెడ్డి) తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపైనా, తన తల్లి యశోదరెడ్డిపైనా నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేయాలని, దర్యాప్తును నిలిపివేయాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. కఠిన చర్యలు తీసుకోకుండా మినహాయింపు ఇవ్వాలన్న అభ్యర్థనను కూడా తోసిపుచ్చింది. ఈ కేసుపై గురువారం జస్టిస్ జె.శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. పోలీసులు తప్పుడు ఆరోపణలతో కేసు నమోదు చేశారని, దర్యాప్తును నిలిపివేయాలని అషురెడ్డి తరఫు న్యాయవాది కోరారు. అయితే, ప్రభుత్వ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ కేసు నమోదుకు తగిన ఆధారాలున్నాయని తెలిపారు. సుమారు రూ.10.5 కోట్ల నగదు బదిలీ ఆన్‌లైన్‌లోనే జరిగిందని, దర్యాప్తు కొనసాగించాల్సి ఉందని కోర్టుకు వివరించారు. ఇప్పటికే పిటిషనర్‌కు 41ఏ నోటీసులు జారీ చేశామని కూడా పేర్కొన్నారు.
లండన్‌లో ఉంటున్న తన కుమారుడు వై.వి.ధర్మేంద్రను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, అషురెడ్డి, ఆమె తల్లి పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసి మోసం చేశారంటూ హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త వై. సత్యనారాయణమూర్తి హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ



ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, దర్యాప్తును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి నిరాకరించారు. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ, తదుపరి విచారణను జూన్ 9వ తేదీకి వాయిదా వేశారు.